



19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

ఆదివారం 1 ఫిబ్రవరి 2026 పేజీలు 8


40 సూచికల్లోనూ..

# 100% ప్రగతికి సమష్టి కృషి

- మరో ఆరు సూచికల్లో శత శాతం లక్ష్యంగా సంపూర్ణతా అభియాన్ 2.0
- తొలి దశ విజయం స్ఫూర్తితో మలిదశకు కార్యాచరణ
- ఆకాంక్షిత బ్లాకు ఆదర్శ బ్లాకు స్థాయికి ఎదగాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ఇబ్రహీంపట్నం, జనవరి 31, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వ ఆకాంక్షిత బ్లాకు అయిన ఇబ్రహీంపట్నంలో సంపూర్ణతా అభియాన్ తొలిదశ కార్యక్రమం విజయవంతం కావడంతో ఈ స్ఫూర్తితో సంపూర్ణతా అభియాన్ 2.0ను ప్రారంభించినట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఇబ్రహీంపట్నం మండల ఎంపీడీవో కార్యాలయంలో శనివారం జరిగిన సంపూర్ణతా అభియాన్ 2.0 ప్రారంభోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ.. శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆకాంక్షిత బ్లాకులు 2



## దాతల సహకారం అభినందనీయం

విద్యాభివృద్ధికి ఎంతో దోహదం

కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీ

**మొవ్వ మేజర్ న్యూస్:** దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన భోజనశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని కృష్ణా జిల్లా కలెక్టర్ డీ.కే. బాలాజీ అన్నారు. శనివారం మండల కేంద్రమైన మొవ్వ పిఎం శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తాతినేని గోపాలరావు,బీనా దంపతులు అందించిన 50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన అన్నపూర్ణమ్మ భోజనశాల (తాతినేని భవన్) ను తమిళనాడు మాజీ గవర్నర్ పి.ఎస్.రామ మోహనరావు, జిల్లా కలెక్టర్ బాలాజీలు కలిసి ప్రారంభించి విద్యార్థులకు అంకితం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ పాఠశాలలో భోజనశాల సదుపాయం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న మిగతా 2లో

రోజు ముందుగానే మొదలైన

## పెన్షన్ పండుగ

వివరాలు లోపలి పేజీల్లో...

ఆదివారం సెలవు కారణంగా ముందస్తు పెన్షన్ పంపిణీ

విద్యార్థులకిది కీలక సమయం

## అలసత్వం వద్దు..

వివరాలు 4లో...



## సమస్యలు త్వరలో పరిష్కరిస్తాం

దక్షిణ మధ్య రైల్వే జీ.ఎం. సంజయ్ కుమార్ శ్రీవాత్సవ్

మచిలీపట్నం మేజర్ న్యూస్ : దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాత్సవ్ శనివారం మచిలీపట్నం రైల్వే స్టేషన్ తనిఖీ నిమిత్తం మచిలీపట్నం విచ్చేశారు. ఈ సందర్భంగా మచిలీపట్నం మిగతా 2లో...




# వుడ్‌వర్కింగ్, ఫర్నిచర్ తయారీలో భారత వృద్ధికి ఇండియావుడ్ 2026 కొత్త ఊపిరి

## భారత్ - ఈయూ 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్'తో మార్కెట్ యాక్సెస్, ఎగుమతులకు భారీ బూస్ట్

**విజయవాడ, జనవరి 31, మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 26 నుంచి మార్చి 2, 2026 వరకు బెంగళూరులోని బెంగళూరు ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ సెంటర్ మరోసారి ప్రపంచ వుడ్‌వర్కింగ్, ఫర్నిచర్ తయారీ పరిశ్రమకు కేంద్రంగా మారనుంది. న్యూర్న్‌బర్గ్ మెస్సే ఇండియా నిర్వహిస్తున్న ద్వైవార్షిక ప్రదర్శన ఇండియావుడ్ 2026 26వ ఎడిషన్‌గా జరుగుతోంది. వుడ్‌వర్కింగ్, ఫర్నిచర్ ఉత్పత్తి, మ్యాట్రెస్ తయారీ రంగాలకు ఇది ఒక గ్లోబల్ సమ్మిట్‌గా నిలుస్తోంది. ఈ కార్యక్రమానికి యూరోపియన్ ఫెడరేషన్ ఆఫ్ వుడ్‌వర్కింగ్ మెషినరీ మాన్యుఫాక్చరర్స్ మద్దతు ఇస్తోంది. ఇప్పటివరకు జరిగిన ఎడిషన్లలోనే అతిపెద్దదిగా నిలవనున్న ఇండియావుడ్ 2026లో 50కుపైగా దేశాల నుంచి 1,000కిపైగా బ్రాండ్లు పాల్గొననున్నాయి. సుమారు 90,000కిపైగా పరిశ్రమ నిపుణులు హాజరుకానున్నారు. 85,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ప్రదర్శన జరగనుంది. ఇది గత ఎడిషన్‌తో పోలిస్తే 15 శాతం వృద్ధిని సూచిస్తోంది. ఈ విస్తృత అంతర్జాతీయ భాగస్వామ్యం భారత తయారీ సామర్థ్యాలపై పెరుగుతున్న గ్లోబల్ విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోంది. అధునాతన తయారీ, ఎగుమతులు, ప్రపంచ సమీకరణ ప్రధాన వృద్ధి శక్తులుగా ఉన్న 'వికసిత్ భారత్' విజన్‌కు ఇది అనుగుణంగా ఉంది. ఈ సందర్భంగా న్యూర్న్‌బర్గ్ మెస్సే ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సోనియా ప్రసార్ మాట్లాడుతూ ఇండియావుడ్ 2026 భారత వుడ్‌వర్కింగ్, ఫర్నిచర్ తయారీ పరిశ్రమలో పెరుగుతున్న ఆత్మవిశ్వాసం, పరిపక్వత, గ్లోబల్ ఆకాంక్షలకు ప్రతీక అన్నారు. ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద ఎడిషన్‌గా, భారత్‌ను విశ్వసనీయ తయారీ గమ్యస్థానంగా ప్రపంచ సరఫరా గొలుసులో కీలక లింక్‌గా మరింత బలోపేతం చేస్తోంద న్నారు. బలమైన అంతర్జాతీయ భాగస్వామ్యం, సాంకేతికత, స్థిరత్వం, నైపుణ్యాభివృద్ధిపై ఉన్న దృష్టి పరిశ్రమ అంతర్జాతీయ పోటీతత్వానికి సిద్ధంగా ఉందని తెలిపారు.



# అనారోగ్యంతో ఉన్న పేదలకు సంజీవని సిఎంఆర్ఎఫ్

**తోట్లవల్లూరు మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకోలేని పేదల పాలిట ముఖ్యమంత్రి సహాయనిధి సంజీవని లాంటిదని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. అటువంటి పేదల ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిధులను అందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల పాలిట దేవునిగా నిలుస్తున్నార న్నారు. అనారోగ్యంతో ఎవరు మృత్యువాత పడకూడదనే లక్ష్యంతో వైద్య ఖర్చులకోసం ప్రత్యేకంగా ఆర్థిక సహాయాన్ని అందించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. మండల పరిధిలోని వల్లూరు పాలెం గ్రామంలో యెందూరి జయశ్రీకి 61,586 రూపాయలు, రాజులపాటి కోమల స్వాతి కి 41,729 రూపాయలు వంతున ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను ఎమ్మెల్యే కుమార్ రాజా స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరామ ప్రసాద్, రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు చింతపల్లి వెంకటేశ్వరరావు, స్థానిక పిఏసిఎస్ అధ్యక్షులు ఆచంట కోటేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఈడే వాసు తదితరులు పాల్గొన్నారు.కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.



# ఆపదలో ఉన్న కుటుంబానికి ఆసరాగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరు మండలం కవులూరు గ్రామానికి చెందిన మోదుగు బాబురావు ఇటీవల గుండె సంబంధిత శస్త్రచికిత్స చేయించుకుని హాస్పిటల్‌లో ఉండగా ఆయనకు పెన్షన్ సొమ్మును మైలవరం నియోజకవర్గ శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాను సారం హాస్పిటల్ కి వెళ్లి జి.కొండూరు మండల క్లస్టర్ ఇంచార్జీ బొర్రా అశోక్ ఆధ్వర్యంలో వృద్ధాప్య పెన్షన్ 4 వేల రుపాయలను అందజే యడం జరిగింది, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బొర్రా వెంకటేశ్వరరావు, సచివాలయ అగికల్చర్ అసిస్టెంట్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# అంబటి రాంబాబు 24 గంటల్లోగా బహిరంగ క్షమాపణ చెప్పాలి



**పామర్రు మేజర్ న్యూస్ :** మాజీమంత్రి అంబటి రాంబాబు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై వాడిన భాష, పదజాలం సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన 24 గంటలలోగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. క్షమాపణ చెప్పకపోతే కూటమి కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని, వారి ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. శనివారం పామర్రు పార్టీ కార్యాలయంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రం ప్రశాంతంగా ఉన్నా, ప్రజలు సుభిక్షంగా ఉన్నా, సుపరిపాలన జరుగుతున్నా మీకు కడుపు మంటగా ఉందని ఎద్దేవా చేశారు. పార్టీ అధ్యక్ష పదవిలో ఉన్న జగన్మోహన్ రెడ్డి ఇటువంటి వాటిని ప్రోత్సహించడం బాధాకరమైన విషయం అన్నారు. అందుకే ఆ పార్టీ నాయకులు బజారులోనికి వచ్చి ఇష్టం వచ్చినట్లుగా బూతు పదాలు వాడుతున్నారని పేర్కొన్నారు. ఆ పార్టీ అంటే బూతుల పార్టీ అని, ప్రజాస్వామ్య వ్యతిరేక కార్యక్రమాలు చేస్తారని రాష్ట్రంలోని ప్రజలందరికీ తెలుసునని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిని రోడ్డుపైకి వచ్చి ఇష్టారీతిన బూతులు మాట్లాడటం చూసి ప్రజలు ఛీకొడుతున్నారని అన్నారు. ఈ విధంగా బూతులు మాట్లాడి మళ్లీ ప్రజల్లోకి ఏ ముఖం పెట్టుకొని వెళ్తారని ప్రశ్నించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఏ విధంగా ప్రచారం చేస్తారని ఆయన ప్రశ్నిస్తూ, అంబటి రాంబాబు తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# పింఛన్లు పంపిణీ



**ఏ కొండూరు, మేజర్ న్యూస్:** మండలంలోని రామచంద్రపురం గ్రామంలో నూతనంగా మంజూరైన పింఛన్లు టిడిపి సీనియర్ నాయకులు గడ్డి కృష్ణారెడ్డి లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు మంజూరు చేస్తూ అందిస్తున్నామన్నారు. నిరుపేదలకు పింఛన్లు అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు వంటేరు రామారావు పలువురు పాల్గొన్నారు.

# నేడు రాష్ట్రవ్యాప్తంగా 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ



**జి కొండూరు మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల ఒకరోజు ముందుగానే నేడే జనవరి 31 పంపిణీ చేస్తుంది,మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు జి.కొండూరు మండల కేంద్రంలో నేడు ఉదయం నుంచి సచివాలయ సిబ్బంది తెదేపా నాయకులు లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్ల సొమ్మును పంపిణీ చేసారు, ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్, మైలవరం నియోజవర్గ బిజి సెల్ అధ్యక్షులు పటాపంచుల నరసింహారావు, జి.కొండూరు మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు వెంకటేశ్వరావు (బుల్లి), గ్రామ తెలుగుదేశం పార్టీ సెక్రెటరీ బడుగు రమేష్, మైలవరం నియోజకవర్గం తెలుగు రైతు ఉపాధ్యక్షులు దాసరి హనుమంతురావు, యూనిట్ కో యూనిట్ ఇంచార్జ్ లు బెజవాడ గణపతి రావు, పజ్జూరు శ్రీనివాసరావు, మేచారపు వెంకటరావు, వేల్పుల నాగరత్నం, పటాపంచుల వెంకటనారాయణ, చంద వెంకటేశ్వరావు పాల్గొన్నారు

# సమగ్ర ఎరువుల యాజమాన్యం పై అవగాహన.




**మొవ్వ మేజర్ న్యూస్:** ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం శనివారం మండల పరిధిలోని పెద్దారాయుడుతోట గ్రామంలో కే.వి.కే శాస్త్రవేత్త డా.యం.వెంకట లక్ష్మీ. వివిధ పంటలలో సమగ్ర ఎరువుల యాజమాన్యం పై అవగాహన వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్. వెంకటలక్ష్మి మాట్లాడుతూ రసాయన ఎరువులతో పాటు పచ్చి రొట్ట ఎరువులు, సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వినియోగించు విధానాన్నీ రైతులకు అవగాహన కల్పించారు. పచ్చి రొట్ట ఎరువులు, పశువుల ఎరువు వేయడం వలన నేలలో సేంద్రీయ కార్బనం శాతం పెరుగుతుందని జీవన ఎరువులు వివిధ పంటలలో తక్కువ ఖర్చుతో వరి, మినుము, కూరగాయ మొక్కలు ఇతర పంటలకు వినియోగించు కోవచ్చునని తద్వారా నేలలో సూక్ష్మజీవుల సంఖ్య పెరుగుతాయన్నారు. తద్వారా నేలలో ఉన్న పోషకాలు కరిగి మొక్కలకు పోషకాలు అందించడం, భూమి సారవంతం పెరగడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# చదువే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మార్గం



**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** విద్యార్థులు తమ చదువును నిర్లక్ష్యం చేయకుండా కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు.విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 27వ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా యార్లగడ్డ హాజరయ్యారు. చదువులో ప్రతిభ కనబరిచిన వారికి, వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఆయన బహుమతులు అందజేసి అభినందించారు. అనంతరం పాఠశాలలో అమలవుతున్న 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని' స్వయంగా పరిశీలించి భోజన నాణ్యతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, ధనిక అనే తేడా లేకుండా విద్యార్థులందరూ సమానమే అని చాటిచెప్పడమే స్కూల్ యూనిఫాం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యమని, దీన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కూడా అమలు చేస్తున్నందుకు నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నేటికీ దేశంలోని ఎంతో మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ప్రభుత్వ పాఠశాలల నుంచే వస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ఐటీ రంగం వృద్ధి చెందడం వల్ల మహిళలు ఎక్కువగా ఉద్యోగాలు సాధిస్తున్నారని, దీనివల్ల సమాజంలో వరకట్న వేధింపులు తగ్గుముఖం పట్టాయని ఆయన వివరించారు. ప్రస్తుతం వైద్య రంగంలో కూడా 70-80 శాతం మంది మహిళలే ఉంటున్నారని పేర్కొన్నారు. సమాజంలో గౌరవం పెరగాలంటే చదువు తప్ప మరే ఇతర అడ్డదారులు లేవని, సత్య నాదెళ్ల వంటి వారు కేవలం చదువు ద్వారానే ఆ స్థాయికి చేరుకున్నారని ఉదాహరణగా చెప్పారు. విప్రో, టీసీఎస్ వంటి దిగ్గజ సంస్థలు ఉన్నప్పటికీ, విండోస్ వంటి కొత్త ఆవిష్కరణల్లో మనం ఇంకా వెనుకబడి ఉన్నామని, పరిశోధనలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. యువతను ప్రోత్సహించే దిశగా స్టార్టప్స్‌కు ప్రోత్సాహం అందిస్తున్నందుకు ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కైలే



**తోట్లవల్లూరు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని భద్రిరాజుపాలెం గ్రామంలో పామర్రు మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ శనివారం పలు కుటుంబాలను పరామర్శించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ తో పాటు జడ్పిటిసి సభ్యులు జొన్నల రామమోహన్ రెడ్డి, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐనపూరు జడ్పీ పాఠశాలకు ఐ.ఎన్.పి. హ్యాండ్ పంపు ఏర్పాటు



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఐనపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐ.ఎన్.పి. హ్యాండ్ పంపు ఏర్పాటు చేస్తున్నట్లు పాఠశాల ఎస్ఎంసి కమిటీ చైర్మన్ దూడల శివనాగభవాని తెలియజేశారు. పమిడిముక్కల మండల పరిషత్ నిధుల నుండి ఎంపీపీ కాసాని వేదసుప్రజ, వైస్ ఎంపిపి లు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, జడ్పిటిసి సభ్యురాలు ఏనుగ వెంకటరమణకుమారి, స్థానిక ఎంపిటిసి సభ్యుడు వీర్ల ఆదిశేషు ల సహకారంతో లక్షా 20 వేల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె చెప్పారు. శనివారం పాఠశాలలో ఎస్ఎంసి కమిటీ సూచించిన ప్రదేశంలో హ్యాండ్ పంపును ఏర్పాటు చేయుటకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. శంకుస్థాపన, పూజా కార్యక్రమాలు అనంతరం కూడేరు గ్రామ సర్పంచ్ వీర్ల నాగరాజు బోరింగ్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ్మన వేణుగోపాలరావు మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తాగునీటి అవసరాల కోసం పంపు అవసరమై ఉన్నదని, పాఠశాల ఎస్ఎంసి కమిటీ చైర్మన్, సభ్యులు, మండల పరిషత్ యాజమాన్యాన్ని, కూడేరు, ఐనపూరు గ్రామ సర్పంచ్ లు వీర్ల నాగరాజు, కొండా జయలక్ష్మి బసివిరెడ్డి దంపతులు, ఎంపీటీసీ సభ్యులు వీర్ల ఆదిశేషు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు కొండా రాజగోపాల్ రెడ్డి ల ద్వారా కోరడం జరిగిందని తెలిపారు. ఎస్ఎంసి కమిటీ చైర్మన్ దూడల శివనాగభవాని మాట్లాడుతూ పంపు వేయించుటకు సహకరించిన పమిడిముక్కల మండల ఎంపీపీ, వైస్ ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీ, కూడేరు, ఐనపూరు గ్రామ సర్పంచ్ లకు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి కమిటీ సభ్యులు, అభివృద్ధి కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబంలో ఓ పారిశ్రామికవేత్త రావాలి ఎమ్మెల్యే వసంత

## గుంటుపల్లిలో 'వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్ప్రెన్యూర్'

## నైపుణ్యాభివృద్ధికి శిక్షణ కేంద్రం ప్రారంభం




**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** ప్రతి కుటుంబంలో ఓ పారిశ్రామికవేత్త ఉద్భవించాలని, తద్వారా ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్ప్రెన్యూర్' (ఒక కుటుంబం - ఒక పారిశ్రామికవేత్త) విధానంలో భాగంగా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక పథకం "వన్ ఫ్యామిలీ - వన్ ఎంట్రప్రెన్యూర్" కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం మండలంలోని గుంటుపల్లిలో నైపుణ్యాలభివృద్ధి శిక్షణ కేంద్రాన్ని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు కుటుంబాల ఆదాయాన్ని పెంచేందుకు కృషి జరుగుతుందన్నారు. నూతన పారిశ్రామికవేత్తలకు అవసరమైన నైపుణ్యాభివృద్ధి, శిక్షణ, మార్గదర్శకత్వం అందించడానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ నేతృత్వంలో రాష్ట్రంలో ఆవిష్కరణలు, స్టార్టప్‌లు, నైపుణ్య అభివృద్ధి, ఉపాధి సృష్టిని ప్రోత్సహించే లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి కూడా కొత్త ఆలోచనలతో వచ్చే వారిని ప్రోత్సహించడంతో పాటు రాష్ట్రంలో పారిశ్రామికీకరణ వేగవంతం చేసి, 2047 నాటికి "స్వర్ణ ఆంధ్రప్రదేశ్" లక్ష్యాన్ని చేరుకోవాలనే లక్ష్యంగా ప్రభుత్వం శరవేగంగా అడుగులు వేస్తోందన్నారు. ఉద్యోగాలు చేసే వాళ్లుగా కాదు... ఉద్యోగాలు ఇచ్చే వాళ్లుగా యువత ఎదగాలన్నారు. వన్ ఫ్యామ్లీ-వన్ ఎంటర్ ప్రెన్యూయర్ అనేది ప్రభుత్వ విధానమన్నారు. కొంచెం కొత్త తరహాలో ఆలోచిస్తే పారిశ్రామిక వేత్తలుగా రాణించగలరన్నారు. జాతి కోసం, దేశం కోసం ఆత్మవిశ్వాసంతో పని చేయాలని అన్నారు. ఆర్థిక అసమానతలు లేని సమసమాజాన్ని స్థాపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణత అభియాన్ లక్ష్యాలను నూరుశాతం సాధించాలి

**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** సంపూర్ణత అభియాన్ 2.0 లక్ష్యాలను నూరుశాతం సాధించటానికి సంబంధిత శాఖల ప్రభుత్వ యంత్రాంగం కృషి చేయాలని, ఇందులో క్షేత్రస్థాయిలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి అని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు ఆదేశించారు. నీతి అయోగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాంలో భాగంగా ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమాన్ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు శనివారం ప్రారంభించారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన లోగోలు, వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. లక్ష్యాల సాధనకు నిర్దేశించిన ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమం ఈనెల 28 నుంచి ప్రారంభమైందన్నారు. ఏప్రిల్ 14 వరకు మొత్తం 77 రోజులపాటు కొనసాగుతుందన్నారు. వెనుకబడిన ప్రాంతాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో నీతి ఆయోగ్ సంపూర్ణత అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరూ బాధ్యతతో కృషి చేయాలన్నారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలకు






అనుగుణంగా అందరూ కృషి చేయాలన్నారు. సంపూర్ణతా అభియాన్ ఫోకస్ ఇండికేటర్లయిన ఆరోగ్యం, పోషణ, విద్య, వ్యవసాయం, సంబంధిత రంగాల సేవలలో మెరుగుదల కోసం ఆయా ఇండికేటర్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. సంపూర్ణత అభియాన్ ముఖ్య ఉద్దేశ్యం మేరకు 6 అంశాల్లో రానున్న మూడు నెలల కాలంలో వంద శాతం సంతృప్తికర స్థాయిలో జీవన ప్రమాణాలు మెరుగుపరచాలని సూచించారు. మహిళ స్త్రీ శిశు సంక్షేమ శాఖకు సంబంధించి అంగన్వాడి కేంద్రాల్లో 6 నెలల నుంచి ఆరేళ్లలోపు చిన్నారులకు అందజేస్తున్న పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ చేసేలా సంబంధిత అధికారులు తరచూ కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనూ మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు కల్పించడమే సంపూర్ణత అభియాన్ లక్ష్యమని పేర్కొన్నారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో అమృత్ 2.0 కింద ఇంటింటికి నీటి కుళాయిలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ విద్యార్థుల సంఖ్య ఆధారంగా అవసరమైనన్ని టాయిలెట్స్ నిర్మాణం చేపట్టాలన్నారు. పశువులకు టీకాల విషయంలోనూ 100% లక్ష్యాలను సాధించేలా పనిచేయాలన్నారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.



## వందరోజుల ప్రణాళికపై చర్చించిన డిప్యూటీ ఎంపీడీవో

**పెదపారుపూడి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని యలమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డిప్యూటీ ఎంపీడీవో వంగ శ్రీనివాస్ శనివారం సందర్శించారు. పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులకు 100 రోజుల ఆచ రణ ప్రణాళిక అమలుకు ప్రత్యేక అధికారిగా నియమితులైన ఆయన పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులతో చర్చించారు. ప్రధానోపాధ్యాయుని సమక్షంలో ఉపాధ్యాయులతో సమావేశమైన ఆయన ప్రణాళిక పురోగతి, ఆచరణలో జరుగుతున్న పరిణామాలు, ప్రస్తుత పరిస్థితి, మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఇంకను తీసుకోవలసిన ప్రత్యేక చర్యలు గూర్చి ఆయన చర్చించారు.

## రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి కొండూరు మండలం జి కొండూరు గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పంతో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశానుసారం ఫస్ట్ తారీకు ఆదివారం కావడంతో ఒకరోజు ముందే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను గ్రామ పార్టీ అధ్యక్షుడు పజ్జూరు విజయ్ ఆధ్వర్యంలో గ్రామంలో వికలాంగులకు వితంతువులకు వృద్ధులకు కిడ్నీ వ్యాధిగ్రస్తులకు పెరాలసిస్‌తో బాధపడుతున్న వారికి పెన్షన్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బడుగు రమేష్ సీతారామరాజు బేతపూడి ఏసు యద్దనపూడి ప్రసాద్ కాంతారావు రాజు రాయుడు బేతపూడి చిన్న నరసయ్య కమ్యూనిస్టు నాయకులు పంది సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు

## విలేజ్ క్లినిక్ ఏర్పాటుకు స్థలం విరాళం




**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కృష్ణాపురం లో ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన విలేజ్ క్లినిక్(వెల్నెస్ సెంటర్) నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని స్థానిక తపస్వి ఫౌండేషన్ ఉచితంగా సమకూర్చింది. ఈ ఫౌండేషన్ చైర్మన్ పిన్నమనేని గోపాలకృష్ణ విలేజ్ క్లినిక్ ఏర్పాటుకు అవసరమైన ఆరు సెంట్ల స్థలాన్ని ఉచితంగా అందజేశారు. ఈ మేరకు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించి దస్తావేజులను మండల అధికారులకు అందజేశారు. మండల తహసిల్దార్ కె.నవీన్ కుమార్, ఎండిఓ వీర్ల సీతారామరాజులకు ఆయన ఈ స్థలానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలను స్వయంగా అందజేశారు. సుమారు 15 లక్షల రూపాయలు విలువ కలిగిన స్థలాన్ని ప్రజల వైద్య సేవల కోసం వినియోగించేందుకు నిర్మించనున్న విలేజ్ క్లినిక్ భవన నిర్మాణానికి ఉచితంగా అందించడం పట్ల తహసిల్దార్ నవీన్ కుమార్, ఎండిఓ సీతారామరాజులు ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ శరాబందిరాజు, పంచాయతీ కార్యదర్శి విజయదుర్గ, స్థానిక ఆరోగ్య కార్యకర్తలు, తపస్వి ఫౌండేషన్ ప్రతినిధులు పిన్నమనేని మహేష్, సీతారత్నం, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొండపల్లిలో చౌక ధరల దుకాణాన్ని ప్రారంభం



**కొండపల్లి మేజర్ న్యూస్ :** కొండపల్లి మున్సిపాలిటీలో భయ్యా రామోజీ కుమార్తె ఏటా రాజ్యలక్ష్మికి చెందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ చౌకధరల దుకాణాన్ని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు శనివారం ప్రారంభించారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు పేదలకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేయాలని ఆదేశించారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అంకమ్మ తల్లి గ్రామోత్సవం




**హనుమాన్ జంక్షన్, జనవరి 31, మేజర్ న్యూస్ :** బాపులపాడు మండలం బిళ్లనపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ అంకమ్మ తల్లి వారి గ్రామోత్సవం భక్తుల సందడి మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. శుక్రవారం ప్రారంభమైన అమ్మవారి వార్షిక తిరుణాళ్లు రెండవ రోజు శనివారం ఘనంగా కొనసాగాయి. ఈ సందర్భంగా వేకువజామున అమ్మవారికి ప్రభాత సేవ నిర్వహించగా, అనంతరం సహస్ర కుంకుమార్చన, అష్టోత్తర పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఉంచి మేళతాళాలు, బాణాసంచా మధ్య గ్రామ వీధుల్లో ఘన ఊరేగింపు చేపట్టారు. అమ్మవారి వాహనం ఇంటి ముందుకు రాగానే భక్తులు నీటితో వారపోసి హారతులు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామమంతా భక్తిశ్రద్ధలతో నిండిన వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కొండ పావులూరి వెంకట బాబురావు, కేటీఆర్ ప్రసాద్, హేమంత్ కుమార్, మోహన్ కుమార్ తదితరులు పాల్గొనగా, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

## పేదల మోహంలో ఒక్కరోజు ముందే వెలుగులు



**జి కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరు మండలం పినపాక గ్రామంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అదేశానుసారం మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సూచనలతో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో జి.కొండూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు, లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు, వృద్ధులకు 4 వేలు, వికలాంగులకు 6 వేల రుపాయల పెన్షన్ ఇస్తున్న ఎకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్, ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వమని తెలిపారు, ప్రతి నెల ఒకటో తేదీన ఇచ్చే పెన్షన్ నీ సెలవు కావడంతో ఒక్కరోజు ముందుగానే ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పినపాక గ్రామ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కలేకూరి రవి కుమార్, గంగాదేవి చెరువు నీటి సంఘం అధ్యక్షులు వాకదాని నాగేశ్వరరావు, బూత్ కన్వీనర్ నక్కనబోయిన సాంబశివరావు, సీనియర్ నాయకులు నక్కనబోయిన సాంబయ్య, గుండమాల రవిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## టంచనుగా పించన్ ఇస్తున్న ఘనత కూటమిదే

**కొండపల్లి మేజర్ న్యూస్ :** కొండపల్లి 2 వ డివిజన్ శాంతినగర్ ఏబీమ్ పేటలో మైలవరం శాసనసభ్యులు, వసంత వెంకట కృష్ణ ప్రసాద్, విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు అందజేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య వికలాంగులకు వృద్ధులకు వితంతులకు పెన్షన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండ పల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నూబోయన చిట్టిబాబు, కరిమికొండ బాలాజీ, ఎన్టీఆర్ జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి అఫ్సర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రకాష్, మాజీ ఎంపీటీసీ సభ్యులు హైదర్, రాగల జామలయ్య, నిమ్మల రాజు, మేడ శ్రీనివాసరావు, కొరటా శ్రీనివాస్ రావు, జానుబాబు, దొడ్డాకుల వెంకటేశ్వరరావు,, స్థానిక పార్టీ నేతలు పాల్గొనడం జరిగింది.

## ఎన్ఎస్ఈ ఐపీఓకి సెబీ ఆమోదం లభించడం సంతోషం

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఎన్ఎస్ఈ ఐపీఓకి సెబీఆమోదం లభించడం మాకు చాలా సంతోషంగా ఉంది అని ఎన్ఎస్ఈ ఛైర్పర్సన్ శ్రీనివాస్ ఇంజేటి తెలిపారు. ఇది మా వృద్ధి ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయి. సెబీ ఆమోదంతో, మా అన్ని వాటాదారులకు విలువ సృష్టి యొక్క కొత్త అధ్యాయాన్ని మేము ప్రారంభిస్తాము. ఈ ఆమోదం చీూజు భారత ఆర్థిక వ్యవస్థలో అంతర్భాగంగా, ఎన్ఎస్ఈ భారత మూలధన మార్కెట్లకు దారిచూపేదనే విశ్వాసాన్ని కూడా బలపరుస్తుంది."

# కూటమి ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలి



**పెడన, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వానికి నాయకులకు తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి మంచి బుద్ధిని ప్రసాదించాలని నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి ఉప్పాల రాము (రమేష్) అన్నారు. ఈ మేరకు పట్టణం 10వ వార్డులో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శించుకున్న ప్రత్యేక పూజ కార్యక్రమాలు, స్వామివారికి పాలాభిషేకం తేనాభిషేకాలు తమ పార్టీ నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పాల రాము మాట్లాడుతూ ఆ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారు కూటమి ప్రభుత్వానికి, కూటమి నాయకులకు మంచి బుద్ధి ప్రసాదించాలని వెంకటేశ్వర స్వామిని కోరుకున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి శ్రీవారి ప్రసాదంలో ఉపయోగించే నెయ్యి జంతువుల కొవ్వుతో కల్తీ జరిగి దానిని లడ్డూలలో ఉపయోగించి భక్తులకు ప్రసాదం అందించారని తీవ్రమైన విమర్శలు చేయడం జరిగిందన్నారు. ఈ కూటమి ప్రభుత్వం నియమించిన సిట్ సుప్రీంకోర్టుకు సమర్పించిన చార్జిషీట్లో నెయ్యిలో జంతువుల కొవ్వు ఏమి కలవలేదని పేర్కొనడం వైఎస్ఆర్సిపి ప్రభుత్వం తిరుమల వెంకటేశ్వర స్వామి ప్రసాదాన్ని అపవిత్రం చేశారని కల్తీ చేశారని అబద్ధాలను ప్రజల్లో వ్యాప్తి చేసి ప్రజల్లో భయాందోళన తొలగించారని అన్నారు. ఇప్పుడు ప్రభుత్వం నియమించిన సిట్ సుప్రీంకోర్టుకు సంబంధించిన సమర్పించిన చార్జిషీట్లో జంతువులకు ఉపయోగించలేదు అని తెలిసినందున మళ్లీ వేరే విధంగా జగన్మోహన్ రెడ్డి ని దుర్భాష ఆడే విధంగా ఈ కూటమి ప్రభుత్వం వ్యవహార శైలి ఉంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెడన నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు.

# గన్నవరం అభివృద్ధిలో రాజీ పడను



**గన్నవరం, జనవరి 31, మేజర్ న్యూస్ :** గన్నవరం గాంధీ సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మ గాంధీజీ కాంస్య విగ్రహాన్ని ఎమ్మెల్యే యార్లగడ్డ ఆవిష్కరించారు. గత కొంతకాలంగా సరైన నిర్వహణ లేక దయనీయ స్థితిలో ఉన్న పాత విగ్రహం స్థానంలో, గన్నవరం గౌరవాన్ని చాటిచెప్పేలా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ కాంస్య విగ్రహాన్ని పునఃప్రతిష్టించిన్నట్లు చెప్పారు. ఈ కాంస్య విగ్రహానికి విరాళాలు అందజేసిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా భారతదేశానికి గుర్తింపు తెచ్చిన వ్యక్తి మహాత్మా గాంధీ అని అన్నారు. గన్నవరం సెంటర్లో ఈ కాంస్య విగ్రహ ఏర్పాటుతో పట్టణానికి కొత్త శోభ వచ్చిందని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం కు ముందు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడంతో పాటు కీలక పనులకు శంకుస్థాపన చేశారు. రూ. 1.74 కోట్ల వ్యయంతో దావాజీగూడెం నుంచి పామర్తి నగర్ వరకు నిర్మించనున్న రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే రూ. 7 కోట్ల వ్యయంతో గన్నవరం నుంచి పుట్టగుంట వరకు రోడ్డు మరమ్మత్తు పనులకు కూడా శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత గన్నవరం పట్టణంలో రూ. 1.03 కోట్ల వ్యయంతో నిర్మించిన నాలుగు సీసీ రోడ్లను ప్రారంభించారు. రూ. 5 లక్షల వ్యయంతో గన్నవరం పంచాయతీ కార్యాలయం వద్ద ఆధునికీకరించిన మినరల్ వాటర్ ప్లాంట్ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, జనసేన పార్టీ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, గన్నవరం సర్పంచ్ పాలడుగు వెంకట వరప్రసాద్, వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, ఎంపీటీసీ లు పడమట రంగారావు, మద్దినేని వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు జాస్తి శ్రీధర్, చిరుమామిళ్ల సూర్యం, దొంతు చిన్న, దయాల రాజేశ్వరరావు, ఆళ్ల వెంకట గోపాలకృష్ణ, గొడ్డళ్ల రామారావు, కొలుసు రవీంద్ర, మూల్పూరి సాయి కళ్యాణి, మేడేపల్లి రమ, బోడపాటి రవి, పుట్టా సురేష్, మొవ్వ వెంకటేశ్వరరావు, కంభంపాటి వెంకట నరసమ్మ, పొదిలి లలిత, కొండేటి వెంకటేశ్వరరావు, బుస్సే నాగప్రసాద్, జొన్నలగడ్డ సుధాకర్, బుస్సే సరిత, ఆళ్ల దమయంతి, దేవినేని సులోచన, బేతాళ ప్రమీల జనసేన పార్టీ నాయకులు చిమట రవివర్మ, బీజేపీ నాయకులు కురుమద్దాలి ఫణికుమార్, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు సాయి, కందగడ్డల నాగేశ్వరరావు, కందగడ్డల కృష్ణారావు, కందగడ్డల శ్రీనివాసరావు, అప్పల బాలకృష్ణ, తాడికొండ ప్రసాద్, గోంట్ల బాలశంకర్, గోంట్ల యజ్ఞ నారాయణ, మదుపల్లి బాలకృష్ణమూర్తి, కూర్మాల సత్య శ్రీనివాస గుప్తా, జాస్తి ఫణి, ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శివరాత్రికి భక్తుల కోసం భారీ ఏర్పాట్లు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** రాసిన శివాలయం గా పేరుందిన శ్రీ రాజరాజే శ్వరీ సమేత రాజశేఖర స్వామి దేవస్థానంలో ఫిబ్రవరి 15న జరగనున్న మహాశివరాత్రి మహోత్సవానికి సంబంధించి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. శనివారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆలయ చైర్మన్ ఘంటసాల రాజమోహనరావు, కార్యనిర్వహణ అధికారి (ఈవో) యార్లగడ్డ వాసు మాట్లాడుతూ, ఆలయా నికి నూతన పాలక మండలి ఏర్పడిన తర్వాత అభివృద్ధి పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించామని, ప్రస్తుతం ఆలయ సుందరీకరణ పనులు శరవేగంగా సాగుతున్నాయని చెప్పారు. శివరాత్రి పర్వదినం నాడు తెల్లవారుజాము నుంచే స్వామివారి దర్శనానికి వేలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని, వారికి క్యూలైన్లలో గానీ, దర్శన సమయంలో గానీ ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని త్రాగునీరు తదితర సదుపాయాలను కల్పనకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని శివరాత్రి రోజున ఆలయానికి విచ్చేసే భక్తుల కోసం అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఇకపై భక్తుల కోరిక మేరకు, ఆలయ వైభవాన్ని మరింత పెంచేలా ఇకపై ప్రతి నెలా వచ్చే మాస శివరాత్రి రోజున స్వామివారికి శివకల్యాణం కన్నుల పండుగగా జరిపించనున్నట్లు ప్రకటించారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు కోసూరి అవినాష్, గోళ్ళ హంస, వెంతురుమిల్లి వెంకటేశ్వరరావు, అవనిగడ్డ రమేష్ తదితరులు పాల్గొని, ఉత్సవ నిర్వహణపై పలు సూచనలు చేశారు.

## రోజు ముందుగానే మొదలైన పెన్షన్ పండుగ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం మండలం కానూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడి కోసం పింఛన్లు మొదలు ప్రజల సంక్షేమం కోసం ఎంతటి ఆర్థిక భారమొచ్చినా భరించడానికి సిద్ధంగా ఉన్నాం. ప్రతి నెల,ఎటువంటి జాప్యం లేకుండా, లబ్ధిదారుల ఇంటి వద్దకే పెన్షన్ చేరవేయడం వల్ల వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు ఆనందంతో ఉన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, వారికి భరోసా కల్పించడం మా ప్రభుత్వ ప్రధాన ధ్యేయంఅని ఆయన తెలిపారు.ప్రజల ఆదాయం పెంచి అన్ని విధాలుగా ఆదుకుంటాం. అధిక పింఛన్లు ఇచ్చే ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్.. మాది పేదల ప్రభుత్వం.. ఒకటో తేదీ ముందుగానే పింఛన్లు ఇస్తున్నాం.ఈ కార్యక్రమంలో సెక్రటరీ రామ్ సుబ్బారావు, దివి మహేష్, పీత రాము, బొమ్మిడి ఏడుకొండలు, బొలిశెట్టి నాని, మోపిదేవి కృష్ణ, పాల్గొన్నారు.

# ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారు వైసీపీ నాయకులు



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** వైసీపీ నాయకులు ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారని టీడీపీ మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు అన్నారు. శనివారం చల్లపల్లిలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో మండల టీడీపీ ఆధ్వర్యంలో కూటమి నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. వైసీపీ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో అసలు నెయ్యి లేకుండా నెయ్యిలా అనిపించే రసాయనాలతో కల్తీ లడ్డులు తయారు చేయించిన మోసపూరిత ఘటనలో దోషులు ప్రతి ఒక్కరినీ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి శిక్షించాలని పూజలు చేసినట్లు టీడీపీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా మోర్ల రాంబాబు, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు మాట్లాడుతూ అవనీతి పొరలతో కళ్ళు పూడిపోయిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని, సూపర్ సిక్స్ పథకాల సమర్థవంతమైన అమలును చూడలేకపోతున్నారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో జరుగుతున్న విస్తృత అభివృద్ధిని చూసి సహించలేకపోతున్న జగన్మోహన్ రెడ్డికి తిరుమల లడ్డు విషయంలో వాస్తవ నివేదికలు ఒక్కొక్కటిగా బయటకు వస్తూ ఉంటే తట్టుకోలేక అవాస్తవాలతో ఎదురుదాడికి దిగుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా జగన్ తన భార్యతో కలిసి తిరుమల తిరుపతి దేవస్థానం మెట్లు కింద నుంచి పైకి లేకపోతే పైనుంచి కిందకు కడిగి తన పాపాలను ప్రక్షాళన చేసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీసీ చైర్మన్ నిడమానూరు దిలీప్ కుమార్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ బోలెం నాగమణి, ఏపీ నాటక అకాడమీ డైరెక్టర్ పైడిపాముల స్వప్న, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు మోర్ల శివ, తెలుగు యువత మండల అధ్యక్షులు వాసిరెడ్డి రాకేష్, టీడీపీ జిల్లా మైనారిటీ సెల్ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ హఫీజుర్ రెహమాన్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నబీఘోరీ, అమీర్ జానీ తదితరులు పాల్గొన్నారు.

# గుడ్లవల్లేరులో జేఎన్టీయూకే స్థాయిలో ఖోఖో ప్రారంభం



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో జేఎన్టీయూకే కాకినాడ పురుషులు, మహిళల విభాగాల అంతర్ కళాశాల ఖోఖో టోర్నమెంట్ ప్రారంభోత్సవం జరిగింది. శనివారం జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి గుడివాడ డీఎస్పీ వి.ధీరజ్ వినీల్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. కష్ణాజిల్లా ఖోఖో అసోసియేషన్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు గౌరవ అతిథిగా హాజరయ్యారు. ముఖ్యఅతిథి వి ధీరజ్ వినీల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, గౌరవ అతిథి యలవర్తి శ్రీనివాసరావు విశ్వ విద్యాలయ పతాకాన్ని ఎగురవేసి జాతి ఐక్యతను, ఔన్నత్యాన్ని చాటారు. ఖోఖో టోర్నమెంట్ నిర్వహణా కార్యదర్శి, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం.శివ శంకర్ క్రీడాకారులకు ఆహ్వానం పలికారు. ఈ టోర్నమెంట్‌కు తూర్పు గోదావరి జిల్లా నుండి ప్రకాశం జిల్లా వరకు వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుండి 360 మంది పురుష క్రీడాకారులు, 270 మంది మహిళా క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించనున్నారని తెలిపారు. ముఖ్య అతిథి ధీరజ్ వినీల్ ప్రసంగిస్తూ క్రీడలలో ఖోఖోకు భారత దేశంలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఈ క్రీడకు సంబంధించి నియమాల రూపకల్పన భారత్‌లోనే జరిగిందన్నారు. అందుకు ముఖ్య కారకులు స్వాతంత్ర్య సమర యోధులు బాల గంగాధర్ తిలక్ అని తెలిపారు. క్రీడలలో రాణించడం వ్యక్తి మానసిక, శారీరక, ఆత్మ స్థైర్యానికి నిదర్శనమని అన్నారు. క్రీడలలో గెలుపోటములు అత్యంత సహజమన్నారు. నైతిక భాద్యతతో గెలిచే అవకాశాలను విశ్లేషించుకుని అవరోధాలను అధిగమించాలన్నారు. ఆటల ద్వారా విద్యార్థుల్లో పోటీతత్వం ఉండడమే కాక సోదరా భావం అలవడుతుందన్నారు. దేశ సౌభ్రాతత్వాన్నికు క్రీడలు వెన్నెముక అని అభిప్రాయపడ్డారు. ఓటమికి కంగి పోకుండా వైఫల్యాలకు గల కారణాలు విశ్లేషణ చేయాలన్నారు. గెలుపు బాటలో పయనించే ప్రయత్నం చేయాలని క్రీడాకారులను ఉత్సాహం పరిచారు. కష్ణాజిల్లా ఖోఖో అసోసియేషన్ చైర్మన్ యలవర్తి మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని కలిగించడంలో ఎస్.ఆర్.జి.ఈ.సి. ముందు వరుసలో ఉందని కొనియాడారు. విశ్వ విద్యాలయ స్థాయిలో ఎస్.ఆర్.జి.ఈ.సి.లో నిర్వహించడం అభినందనీయం అన్నారు. స్వేచ్ఛకు సంకేతంగా శ్వేత కపోతాలను విడిచి పెట్టి క్రీడా జ్యోతిని వెలిగించారు. విశ్వ విద్యాలయ పరిశీలకునిగా జె.ఎన్.టి.యు.కె. కాకినాడ స్పోర్ట్స్ సెక్రటరి డాక్టర్ శ్యాం కుమార్ విచ్చేశారు. కార్యక్రమంలో కళాశాల కో సెక్రటరి కరస్పాండెంట్ వల్లూరుపల్లి రామకష్ణ, ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్, డైరెక్టర్ పి.సిద్ధయ్య, యాజమాన్య సలహాదారు డాక్టర్ పి.రవీంద్రబాబు, ఫిజికల్ డైరెక్టర్ ఎం.శివ శంకర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం ఆర్ సి హెచ్ శాస్త్రి, అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్స్ డి పూజిత, పి నాగబాబు, వివిధ విభాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, మ్యాచ్ రిఫరీలు, వివిధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు, మేనేజర్లు, విద్యార్థి క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ,పట్టుదల, శ్రద్ధతో చదువుకొని మంచి మార్కులు సాధించాలి

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పదవ తరగతి విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల, శ్రద్ధతో చదువుకొని పదో తరగతి పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విద్యార్థులకు ఉద్బోధించారు. శనివారం సాయంత్రం నగరంలోని పోలీస్ కళ్యాణమండపంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘాల ఆధ్వర్యంలో మచిలీపట్నం నగరంలోని పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణాత్మక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని అందించారు. అంతకు మునుపు జిల్లా కలెక్టర్ యధావిధిగా సైకిల్ పై కలెక్టర్ కార్యాలయం నుండి బయలుదేరి పోలీసు కళ్యాణ మండపానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదల, శ్రద్ధతో పదవ తరగతి పరీక్షలు రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలన్నారు. తన చిన్ననాటి స్మృతులను గుర్తు చేసుకుంటూ తాను 9వ తరగతి వరకు చదివిన తీరు,ఆ తదుపరి పదవ తరగతి నుండి చదివిన తీరు వేరని అన్నారు. పదవ తరగతిలో చాలా పోటీ వాతావరణం ఉండేదని, తాను పదవ తరగతిలో చదివిన చదివే జీవితంలో ఎంతో ఉపయోగపడిందని, ఐఏఎస్ కాగలిగాననీ విశదీకరించారు. చదువుకున్న సబ్జెక్టులను ఎప్పటికప్పుడు మననం చేసుకుంటూ ఉంటే సబ్జెక్టుపై పట్టు సాధించవచ్చున్నారు. అంతేకాకుండా పరీక్షలు వేగంగా, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, మంచి కస్తూరి తో వ్రాయాలన్నారు. అప్పుడే మంచి మార్కులు పడతాయన్నారు. ప్రస్తుతం మంచి బ్రాండ్లతో వెలుగొందుతున్న సంస్థలన్నీ ఒకప్పుడు వాటి యజమానులు అందరూ ఒకప్పుడు ఎంతో కష్టపడి పైకి వచ్చిన వారే అని అన్నారు ముఖ్యంగా సైకిల్ బ్రాండ్ నారాయణరావు, రిలయన్స్ అధినేత ధీరుభాయ్ అంబానీ పేదరికం నుండి ఉన్నత స్థాయికి ఎదిగిన తీరు విద్యార్థులకు వివరించారు. క్రికెటర్



సచిన్ టెండూల్కర్ మొదట్లో ఎలా పట్టుదలగా ఆడేవారు ఎంతగా శ్రమించేవారు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో తెలియచెప్పారు. ప్రతి ఒక్క విద్యార్థి ఆలోచనలు గొప్పగా ఉండాలని అందుకు అనుగుణంగా ప్రణాళిక ప్రకారం అలవాట్లు మార్చుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. క్రమశిక్షణ, మంచి అలవాట్లు ఉంటే జీవితంలో ఏమైనా సాధించవచ్చని హితవు పలికారు. విద్యార్థులందరూ చరవాణికి దూరంగా ఉండాలని, మెదడు బాగా పనిచేయాలంటే సరిగా ఆహారం తీసుకోవాలని రాత్రిపూట 7 నుంచి 8 గంటలు బాగా నిద్ర పోవాలని అన్నారు. అనంతరం నగరంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో పదవ తరగతి చదువుకుంటున్న విద్యార్థులకు ఇటీవల నిర్వహించిన టాలెంట్ టెస్ట్ పోటీలలో విజేతలైన వారికి నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాలను జిల్లా కలెక్టర్ అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి యు వి సుబ్బారావు, ప్రైవేట్ పాఠశాలల సంఘాల అధ్యక్షులు కే వి జోన్, సన్ స్టార్ పాఠశాల అధినేత శ్రీరామ్, పలు ప్రైవేట్ పాఠశాలల ప్రిన్సిపాల్ లు, యాజమాన్య సంఘాల నాయకులు, విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## స్వచ్ఛ మైన గాలి కోసం కృషి చేయాలి : కలెక్టర్

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి ఆదేశాల ప్రకారం వాయు కాలుష్యాన్ని తగ్గించి, స్వచ్ఛ మైన గాలి కోసం కృషి చేసే కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ కార్యాల యం ప్రాంగణంలోకి వచ్చే ప్రతి ఒక్కరు కాలినడ కన లేదా సైకిల్ పై రావాలి అని తెలిపారు.

## జెనరేటివ్ ఎ.ఐ పై అవగాహన సదస్సు

**మొవ్వ మేజర్ న్యూస్ న్యూస్:** మండల కేంద్రమైన మొవ్వ వి.ఎస్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పి.జి కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో శనివారం ఒక జాతీయ స్థాయి సదస్సు నిర్వహించారు. "విద్యార్థులలో విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకతను పెంపొందించడంలో జెనరేటివ్ ఎ.ఐ సాధనాల ఉపయోగం" అనే అంశం పై ఈ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మాధవి మాట్లాడుతూ.. మారుతున్న సాంకేతిక కాలానికి అనుగుణంగా విద్యార్థులుమంచి నూతన పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ టి. శ్రీకాంత్ ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇటువంటి సదస్సులు విద్యార్థుల మేధో వికాసానికి ఎంతో తోడ్పడతాయని పేర్కొన్నారు. కంప్యూటర్ సైన్స్ విభాగం అధిపతి డాక్టర్ ఎం. రజనీకాంత్ పర్యవేక్షణలో కళాశాలలోని మన టీ.వి. గదిలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. కేవలం కంప్యూటర్ సైన్స్ విద్యార్థులే కాకుండా, కళాశాలలోని అన్ని విభాగాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, హర్యానా సెంట్రల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ డాక్టర్ ప్రమోద్ కుమార్ గుప్తా అందించిన మెళకువలను తెలుసుకున్నారు. ఎ.ఐ సాధనాలను సృజనాత్మకంగా ఎలా ఉపయోగించాలో ఈ సదస్సు ద్వారా విద్యార్థులు అవగాహన కల్పించారు.

## చల్లపల్లిలో ఇండోర్ షటిల్ కోర్టుకు స్థలం కేటాయించండి

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లిలో ఇండోర్ షటిల్ కోర్టు నిర్మాణానికి స్థలం కేటాయిం చాలని కోరుతూ రాయల్ షటిల్ అసోసియేషన్ ప్రతినిధులు శనివారం జిల్లా కలెక్టర్ డికె.బాలాజీకి వినతిపత్రం అందచేశారు. చల్లపల్లిలో 15 సంవత్సరాలుగా ప్రవేటు స్థలంలో షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు ప్రాక్టీసు చేస్తున్నారనీ.. ఒకే కోర్టు ఉన్న ఈ స్థలం సరిపోవటంలేదని తెలిపారు. ప్రతి ఏటా సంక్రాంతి సందర్భంగా టోర్నమెంట్లు సైతం నిర్వహిస్తున్నామనీ, ఆసక్తిగల క్రీడాకారులు పెరుగుతుండటంతో అందరూ అడుకునేందుకు అవకాశం ఉండటంలేదని చెప్పారు. స్థలం కేటాయించాలంటూ స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌కు ప్రజాదర్బార్లో అర్జీ అందచేశామనీ, సానుకూలం గా స్పందించిన వారు డిఎస్ డీవో వారికి సిఫార్సు చేశారన్నారు. చల్లపల్లిలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమి లేదా కమ్యూనిటీ స్థలంలో షటిల్ కోర్టు ఏర్పాటుకు అనుమతిస్తూ స్థలాన్ని కేటాయించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మల్లవోలు ప్రశాంత్, రుద్రపాటి మల్లి, మిరియాల జితేంద్ర, బెల్లంకొండ అర్జునరావు, పోతురాజు తదితరులు ఉన్నారు.

## యాక్షన్ ప్లాన్ పై డి.ఇ.ఓ ఆరా!



**మొవ్వ మేజర్ న్యూస్:** పిఎం శ్రీ శ్రీ మండవ. కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం అన్నపూర్ణ భవన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి యు. వి. సుబ్బారావు పాల్గొని తదనంతరం పాఠశాలలో కిచెన్, గార్డెన్ సందర్శించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీపీఎస్ మొవ్వ (ఆర్) పాఠశాలను సందర్శించి జి యఫ్ యల్ ఎన్ 75రోజుల యాక్షన్ ప్లాన్ అమలుతీరును పర్యవేక్షించారు. తరువాత భవితా సెంటర్ను సందర్శించి ప్రత్యేక అవసరాల చిన్నారులకు అందుతున్న విద్యా విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి ఐ. పద్మ రాణి, మండల విద్యాశాఖ అధికారులు ఏ. భాను ప్రకాష్ ,కే. శ్రీలక్ష్మిలతో పాటు సిఆర్ఎంటి లు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఏఆర్ కానిస్టేబుళ్లు

**విజయవాడ మేజర్ న్యూస్:** విజయవాడ నగర పరిధిలోని విధులు నిర్వహిస్తున్న ఇద్దరు ఏ ఆర్ కానిస్టేబుళ్ళు దారి మధ్యలో మొబైల్ ఫోన్ దొరకడంతో దానిని భద్రపరిచి, సెల్ ఫోన్ యజమానికి ఇచ్చి నిజాయితీని చాటుకున్నారు. సిహె చ్.కరుణ కుమార్, ఆవేల్పూరు, కంకిపాడు మండలం.తన బైక్ రిపేరు నిమిత్తం విజయవాడకు రాగా, బందరు రోడ్డులోని రేడియో స్టేషన్ ఎదు రుగా తన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నారు.అదే సమయంలో ఎస్కార్ట్ నిమిత్తం వెళ్తున్న ఏఆర్ కానిస్టేబుళ్లు బి. క్రాంతి కుమార్ మరియు ఎన్. సతీష్‌లు రోడ్డుపై పడి ఉన్న సెల్‌ఫోన్‌ను గమనించారు. వెంటనే వారు ఆ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, యజమాని వివరాలు సేకరించి అతడిని పిలిపించారు. ఆ సెల్‌ఫోన్‌ను సురక్షితంగా యజమాని కరుణ కుమార్‌కు అందజేశారు. సకాలంలో స్పందించి ఫోన్‌ను అప్పగించిన కానిస్టేబుళ్లకు బాధితుడు కృతజ్ఞతలు తెలియజేశారు.వీరి నిజాయితీని అభినందించారు.

# ఆదివారం సెలవు కారణంగా ముందస్తు పెన్షన్ పంపిణీ





## లబ్ధిదారుల ఇళ్లకే వెళ్లి పెన్షన్లు అందజేసిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్

## వైఎస్సార్సీపీ నేతల భాష తీరు మార్చుకోవాలి

## అసెంబ్లీలో ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరతా

**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్:** ఆదివారం సెలవు దినం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఒక రోజు ముందుగానే, అంటే జనవరి 31వ తేదీనే రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ల పంపిణీ చేపట్టిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ తెలిపారు. విజయవాడ రూరల్ రామవరప్పాడు సాయి నగర్, పటేల్ నగర్ ప్రాంతాలలో ఎమ్మెల్యే యార్లగడ్డ అధికారులు, కూటమి నాయకులతో కలిసి స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో మొత్తం 40,659 మంది లబ్ధిదారులకు 17.37 కోట్ల రూపాయలను పంపిణీ చేస్తున్నట్లు ఆయన వివరించారు. గత ప్రభుత్వం వాలంటీర్ల పేరుతో ఏటా వేల కోట్లు వృథా చేసిందని, అయితే వాలంటీర్లు లేకపోయినా ప్రభుత్వ యంత్రాంగం ద్వారా సమర్థవంతంగా పెన్షన్లు అందించవచ్చని గత 18 నెలలుగా నిరూపిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో కుప్పకూలిన ఆర్థిక వ్యవస్థను, ధ్వంసమైన రోడ్లను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75 ఏళ్ల వయసులో కూడా అహర్నిశలు శ్రమిస్తూ బాగు చేస్తున్నారని కొనియాడారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా 'సూపర్ సిక్స్' పథకాలను అమలు చేస్తున్నామని, ఉద్యోగులకు ఒకటో తారీఖునే జీతాలు ఇస్తున్నామని యార్లగడ్డ చెప్పారు. తిరుమల లడ్డూ వివాదం పై వైఎస్సార్సీపీ నాయకుల తీరును ఆయన తప్పుపట్టారు. వైఎస్సార్సీపీ నాయకుల భాషా తీరుపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్ మోహన్ రెడ్డి కూడా అసభ్యంగా మాట్లాడటం శోచనీయమని అన్నారు. గతంలో చంద్రబాబు ఇంటిపై జోగి రమేష్ దాడి చేసినప్పుడు కూడా జగన్ స్పందించలేదని గుర్తు చేశారు. గతంలో రాజీవ్ గాంధీ వంటి నాయకులను విమర్శించినప్పుడు కూడా 'గారు' అని గౌరవంగా సంబోధించే వారని గుర్తు చేశారు. వైసీపీ నేతలకు 'స్పోకెన్ తెలుగు' తరగతులు అవసరమని ఎద్దేవా చేశారు. భాషను, ప్రజలను అవమానించేలా మాట్లాడే నాయకులపై నియంత్రణ కోసం అసెంబ్లీలో ప్రత్యేక చట్టం తీసుకురావాలని ముఖ్యమంత్రిని కోరనున్నట్లు యార్లగడ్డ వెంకట్రావ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఏఎంసి చైర్మన్ గూడవల్లి నరసింహారావు, విజయవాడ రూరల్ మండల టిడిపి అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, రామవరప్పాడు గ్రామ టిడిపి అధ్యక్షులు నబిగాని కొండయ్య, జనసేన పార్టీ మండల అధ్యక్షులు పొదిలి దుర్గారావు, టిడిపి నాయకులు అద్దేపల్లి సాంబు, కొల్లా ఆనంద్, పట్టపు వెంకటేశ్వరరావు, బొప్పన హరికృష్ణ, బొమ్మసాని అరుణ, మున్నంగి సత్యనారాయణ, కొంగన రవి, బెజ్జవరపు సూర్యకుమారి, యర్రంశెట్టి రామాంజనేయులు, కాటూరు నాగమణి, తుపాకుల శివలీల, చల్లగాలి సునీల్ కుమార్, గండికోట సీతయ్య, జనసేన పార్టీ నాయకులు మేకల స్వాతి, అడ్డగిరి రామకృష్ణ, రత్నం నాగేశ్వరరావు, కోలా సతీష్, సామర్ల స్వామి, పైడిముక్కల పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని విధాలుగా ప్రజలను ఆదుకోవడమే తమ ప్రభుత్వ లక్ష్యం



**తోట్లవల్లూరు మేజర్ న్యూస్ :** పేద, బడుగు, బలహీన వర్గాలను అన్ని విధాలుగా ఆదుకోవడమే తమ కూటమి ప్రభుత్వం లక్ష్యమని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. మండల పరిధిలోని వల్లూరుపాలెం గ్రామంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అన్ని వర్గాల ప్రజలకు పింఛన్లను అందించడం జరుగుతోందన్నారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు దేశంలో ఎక్కడాలేని విధంగా అత్యధికంగా పింఛను అందిస్తున్న ప్రభుత్వం తమకూటమి ప్రభుత్వమేనని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 19 నెలల కాలంలోనే రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజల కనీస అవసరాలు మెరుగుపరిచేందుకు సీసీ రోడ్ల నిర్మాణాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడం తోపాటు సామాజిక అవసరాలను కూడా తీరుస్తూ వారి అభిమానాన్ని చూరగొంటున్న మంచి ప్రభుత్వం ఈ ప్రభుత్వమని పేర్కొన్నారు. ఒకటో తేదీన ఇవ్వవలసిన పింఛను ఆదివారం రావడంతో ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు అందజేస్తూ వారి ముఖాలలో ఆనందాన్ని చూస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు మండల పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరాం ప్రసాద్, రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు చింతపల్లి వెంకటేశ్వరరావు, పిఏసిఎస్ అధ్యక్షులు ఆచంట కోటేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఈడే వాసు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి తొలి ప్రాధాన్యత

## ఒకరోజు ముందుగానే పింఛన్లు అందజేత

## మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

## నియోజకవర్గంలో 41,903 మందికి రూ.18.05 కోట్లు



**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి తొలి ప్రాధాన్యత ఇస్తోందని, ఆదివారం సెలవుదినం కావడంతో ఒక రోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. విజయవాడ రూరల్ మండలం రాయనపాడు గ్రామంలో పేదలకు ప్రతినెలా మంజూరు చేసే ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు శనివారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని పేదలకు గౌరవప్రదమైన జీవితాన్ని అందించడం కోసం, ఆర్థికంగా అండగా నిలవడం కోసం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. మైలవరం నియోజకవర్గంలో 41,903 మంది లబ్దిదారులకు ఫిబ్రవరి నెలకు సంబంధించి రూ.18.05 కోట్లు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ పథకం కింద వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత కార్మికులు, కల్లు గీత కార్మికులు, ట్రాన్స్‌జెండర్లు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఆర్థిక సాయం లభిస్తుందన్నారు. పింఛను సొమ్మును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ కు గురై మృతి చెందిన పగడాల శ్రీనివాసరావు (38)చిత్రపటానికి పుష్పములు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. చిన్నవయసులోనే శ్రీనివాసరావు మృతి చెందటం బాధాకరమని అన్నారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్‌టీఆర్ భరోసా పింఛన్లతో సామాజిక భద్రత

**ఎన్‌టీఆర్ జిల్లా, జనవరి 31, మేజర్ న్యూస్:** ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ పథకం ద్వారా అర్హులైన వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు తదితరులకు రాష్ట్ర ప్రభుత్వం సామాజిక భద్రతను కల్పిస్తోందని, పథకాన్ని జిల్లాలో అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో అమలుచేస్తున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. శనివారం పండగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరగ్గా... 64వ డివిజన్ కండ్రికలో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి పాల్గొన్నారు. పింఛనుదారులకు ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా పింఛనుమొత్తాన్ని అందిస్తున్న తీరును పరిశీలించారు. లబ్ధిదారులైన వయోవృద్ధులను ఆత్మీయంగా పలకరించి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్లు పేదలకు వరమని.. సమాజంలో గౌరవప్రదంగా జీవించేందుకు ఈ సహాయం ఎంతగానో తోడ్పడుతుందని పేర్కొన్నారు. జిల్లాలో 2,27,933 మంది లబ్ధిదారులకు దాదాపు రూ. 98.42 కోట్ల మేర పంపిణీ చేయడం జరుగుతోందని.. ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువచేసేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు నిరంతర పర్యవేక్షణ ఉంటోందని కలెక్టర్ పేర్కొన్నారు.

## పింఛను అందించిన ఇన్చార్జి కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగర పాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్ శనివారం ఉదయం ముత్యాలంపాడు, గవర్నమెంట్ ప్రెస్ పరిసర ప్రాంతాలని పర్యటించి ఎన్టీఆర్ భరోసా పింఛను లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఆ ప్రాంతాల్లో గల పింఛను లబ్దిదారుల ఆధార్ కార్డు పరిశీలించి, ఫేస్ రికగ్నిషన్ సిస్టం (ఎఫ్ ఆర్ ఎస్ ) ద్వారా చెక్ చేసి పింఛన్ డబ్బులు అందించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కమిషనర్ మాట్లాడుతూ ఉదయం ఆరింటికల్లా పెన్షన్ పంపిణీ మొదలు పెట్టాలని, పెన్షన్ పంపిణీలో ఎటువంటి అలసత్వం వహించరాదని, పెన్షన్ దారుల ఇంటి వద్దకు వెళ్లి కచ్చితంగా పెన్షన్ అందించాలని అన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోగల సర్కిల్ 1 పరిధిలో 17,761 పెన్షన్లు, సర్కిల్ 2 పరిధిలో 22,806, సర్కిల్ 3 పరిధిలో 17,609 పెన్షన్లు ఉన్నాయని, వారందరికీ సిబ్బంది సకాలంలో పెన్షన్ పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ పర్యటనలో ఇంచార్జి కమిషనర్‌తో పాటు సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీలో ఉత్సాహంగా టీడీపీ శ్రేణులు



**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** శనివారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉదయం నుండి ప్రభుత్వ సిబ్బందితో పాటు నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లోనూ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలోని వెంట్రప్రగడ గ్రామంలో మండల అధ్యక్షులు చలసాని రమేష్ చౌదరి (చంటి), నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి పింఛన్లను పంపిణీ చేశారు.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999